JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | సోమవారం 29-09-2025
Medchal - Malkajgiri | Monday 29-09-2025
jayabherinews
సంపుటి : 02 | సంచిక : 124 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 124 | Pages : 8 | ₹: 5


2 లో



2 లో

## ప్రపంచం గర్వించే ఒక గొప్ప సిటీ

- భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఫ్యూచర్ సిటీలో ఉద్యోగ అవకాశాలు
- నేనెవరికీ అన్యాయం చేయను
- ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు

జయభేరి, హైదరాబాద్ :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ FCDA భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రాధికార సంస్థ భవనంతో పాటు కొంగరకలాన్ నుంచి ఆమనగల్ వరకు ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ 1 నిర్మాణానికి కూడా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఫ్యూచర్ సిటీ నమూనా చిత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.. "సింగరేణి సంస్థ కార్పొరేట్ గ్లోబల్ కార్యాలయం కోసం ఫ్యూచర్ సిటీలో 10 ఎకరాలు కేటాయిస్తున్నాం. 2026 డిసెంబర్ నాటికి సింగరేణి కార్యాలయ నిర్మాణం పూర్తి కావాలి. ఈ శంకుస్థాపన చేసిన ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనం డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. దీని సమీపంలోనే నిర్మిస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కూడా డిసెంబర్ లో ప్రారంభించుకుంటాం.

ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలు తెలంగాణలోని భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి కార్యకలాపాలను నిర్వహించుకునేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ప్రస్తుతం 85 కంపెనీలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను స్థాపించాయని, భవిష్యత్తులో మిగతా కంపెనీలన్నీ ఇక్కడ తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకునేలా భారత్ ఫ్యూచర్ సిటీని అగ్రశ్రేణి నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

## ఆసియా కప్ విజేతగా భారత్

ఆసియాకప్‌లో భారత్ విజయదుందుభి మోగించింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను పాతరేస్తూ ఫైనల్లో అదరగొట్టింది. టోర్నీలో ముచ్చటగా మూడోసారి దాయాదిని మట్టికరిపించిన టీమ్ ఇండియా దుబాయ్ నడిగడ్డపై మువ్వన్నెల పతాకాన్ని రెపరెపలాడించింది. పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న పరిస్థితిలో భారత్ తమ సత్తాపంటో చేతల్లో చూపెట్టింది. సమిష్టి ప్రదర్శనతో కదంతొక్కుతూ పాక్‌ను ఓడించిన టీమ్‌ఇండియా... రికార్డు స్థాయిలో తొమ్మిదో సారి ఆసియాకప్‌ను సగర్వంగా ముద్దాడింది. సహచరులు విఫలమైన చోట తన విలువ చాటిన తిలక్..దేశ ప్రజలకు విలువైన దసరా కానుక అందించాడు.

- ఆపరేషన్ తిలక్.. అజేయ అర్ధ సెంచరీతో విజృంభణ
- ఫైనల్లో పాక్‌పై భారత్ ఉత్కంఠ విజయం
- తొమ్మిదో సారి టైటిల్ కైవసం

దుబాయ్:

పదిహేను రోజుల వ్యవధిలో దాయాది పాకిస్థాన్‌తో ముచ్చటగా మూడోసారి జరిగిన పోరులో భారత్‌దే పైచేయి. టోర్నీలో అపజయమన్నదే లేకుండా సాగిన టీమ్‌ఇండియా.. ఆదివారం చిరకాల ప్రత్యరితో ఆద్యంతం ఉత్కంఠగా జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో ఆ జట్టును 5 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. ఈ టోర్నీలో టైటిల్ గెలవడం భారత్‌కు ఇది తొమ్మిదోసారి. పాక్ నిర్దేశించిన 147 పరుగుల ఛేదనను భారత్ 19.3 ఓవర్లలో పూర్తిచేసింది. తిలక్ వర్మ (53 బంతుల్లో 69 నాటౌట్, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడగా, శివమ్ దూబె (22 బంతుల్లో 33, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), సంజూ శాంసన్ (24) రాణించారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన పాక్.. భారత స్పిన్నర్ల మాయకు విలవిల్లాడింది.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

జయభేరి, హైదరాబాద్ :

గత ఐదు రోజులుగా వైరల్ జ్వరంతో బాధపడుతున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఏపీ సీఎం చంద్రబాబు పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జ్వరం తీవ్రత లేదని, దగ్గు ఎడతెరిపి లేకుండా వస్తోందని పవన్ కల్యాణ్ సీఎంకు తెలిపారు. పరీక్షలు చేసి క్రానిక్ బ్రాంకైటిస్ మూలంగా దగ్గు ఎక్కువగా వస్తోందని, ఫలితంగానే గొంతు దగ్గర నొప్పి కూడా ఉందని వైద్యులు చెప్పినట్లు వివరించారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో మెగా డీఎస్సీని విజయవంతంగా

...మిగతాది 2 లో



## మైదానంలోనూ 'ఆపరేషన్ సిందూర్'

- ఎక్కడైనా ఫలితం ఒక్కటే
- ప్రధాని మోదీ సంచలన పోస్ట్..

జయభేరి, న్యూఢిల్లీ:

చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ఫైనల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. 147 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు స్టార్టింగ్‌లోనే షాక్ తగిలింది. ఈ టోర్నీలో సూపర్ ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ రెండో ఓవర్ తొలి బంతికి ఔటయ్యాడు.

...మిగతాది 2 లో





## రూ. లక్షా 15 వేలు దాటేసిన బంగారం ధర

పండగల సీజన్‌లో బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు అంతకు రెట్టింపుగా పెరుగుతోంది. గత రెండు రోజుల్లో తులంపై సుమారు రూ.1500కుపైగా పెరిగిన బంగారం ధర.. తాజాగా పది రూపాయలు మాత్రమే తగ్గింది. ఈ తగ్గింపు పెద్దగా ఊరటనిచ్చేది కాదు. సెప్టెంబర్ 29వ తేదీన తులం ధర రూ.1,15,470 వద్ద ఉంది.

**ప్రధాన నగరాల్లో ధరల వివరాలు:**

**ఢిల్లీ:** 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,15,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,05,990 ఉంది. **ముంబై, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ:**

...మిగతాది 2 లో

## ఉపరాష్ట్రపతితో ప్రధాని భేటీ



జయభేరి, న్యూఢిల్లీ:

దేశ రాజకీయ పరిణామాల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌ను కలిశారు. ఇటీవలే ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన రాధాకృష్ణన్‌ను ప్రధాన మంత్రి... ఆయన నివాసం, వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్ వద్ద కలసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం X ద్వారా వెల్లడించింది. "గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు, నేడు గౌరవనీయ ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ గారిని వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు" అని పోస్ట్‌లో పేర్కొంది. ప్రధాని మోదీ కూడా ఈ భేటీ గురించి ట్వీట్ చేశారు. ఈ భేటీలో దేశ రాజకీయ పరిస్థితులు, ముఖ్యమైన జాతీయ అంశాలపై ఇద్దరు నేతలు చర్చించినట్లు సమాచారం. గత కొద్ది రోజులుగా పార్లమెంట్ లో శాసన కార్యక్రమాలు వేగంగా జరుగుతున్న తరుణంలో, ఈ సమావేశం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. రాధాకృష్ణన్ ఇటీవలే ఉపరాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించగా, దేశంలోని రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవిని చేపట్టిన ఆయనకు అన్ని వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంలో ప్రధాని మోదీ స్వయంగా వెళ్లి కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## లేహ్ లో ఏం జరుగుతోంది

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ప్రపంచం గర్వించే ఒక గొప్ప సిటీ

అప్పుడు నెలకు మూడుసార్లు తాను ఇక్కడికి వస్తా. భవిష్యత్తు కార్యక్రమాలన్నీ ఇక్కడి నుంచే తీసుకుందాం. గతంలో కులీకుతుబ్ షాహీలు, నిజాం నవాబులు, గత పాలకులు ప్రణాళికా బద్ధంగా నగర అభివృద్ధికి పునాదులు వేసినట్టుగానే భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపట్టాం. భారత దేశమే కాకుండా ప్రపంచం గర్వించే ఒక గొప్ప సిటీని నిర్మిస్తాం. గడిచిన 70 ఏళ్లుగా న్యూయార్క్, సింగపూర్, టోక్యో, దుబాయ్ నగరాలను చూసొచ్చామని.. అలా ఇంకెంత కాలం చెప్పుకుంటాం. న్యూయార్క్ లో ఉన్న వారు సైతం ఫ్యూచర్ సిటీ చూసొచ్చామని చెప్పుకునే తీరుగా దీన్ని తీర్చిదిద్దుతాం. ఎగుమతి, దిగుమతి వ్యాపార కార్యకలాపాల కోసం పోర్టుతో అనుసంధానం చేయడానికి ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా మచిలీపట్నం వరకు 12 వరుసల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే రాబోతోంది. అలాగే ఇక్కడి నుంచి వయా అమరావతి చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్ నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది. ఇక్కడి నుంచి శ్రీశైలం వరకు వంద మీటర్ల వెడల్పుతో రోడ్డు వేసుకుంటున్నాం. దాంతో పాటు బెంగుళూరుకు బుల్లెట్ ట్రైన్ కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. ఫ్యూచర్ సిటీకి సంబంధించి ఈ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక క్రమంలో భూములు కోల్పోతున్న కొంతమందికి నష్టం, కష్టం వచ్చి ఉండొచ్చు. ప్రభుత్వం అర్థం చేసుకుని ఆదుకుంటుంది. తగిన పరిహారం ఇవ్వడమే కాకుండా ఫ్యూచర్ సిటీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. చిన్నచిన్న సమస్యలు పరిష్కరించుకుందాం. నేనెవరికీ అన్యాయం చేయను. న్యాయంగా పరిష్కరించుకుని ముందుకు వెళదాం. ఇండ్ల పట్టాలు ఇవ్వాలని చెప్పాం. ఇందిరమ్మ ఇండ్లు, ఏటీసీ, ఆసుపత్రి ఇవ్వాలని ఇప్పటికే సూచన చేశా. ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తుంది" అని వివరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

నిర్వహించి ఒకేసారి 15,941 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వడాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. ఉద్యోగాలకు ఎంపికైనవారికి నియామకపత్రాలు అందించే కార్యక్రమాన్ని నిర్వహించి యువతలో మనోధైర్యాన్ని, స్ఫూర్తిని నింపారని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 'ఆటో డ్రైవర్ల సేవలో..' కార్యక్రమంపై చర్చించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని విజయవంతంగా అమలు చేయగలిగామని, తద్వారా మహిళలకు ఆర్థికపరమైన వెసులుబాటు కలుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ పథకం మూలంగా ఆటో డ్రైవర్లకు ఇబ్బంది కలగకూడదనే ఆలోచనతో ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఆర్థిక భరోసాను కల్పించే దిశగా తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేస్తున్నామని, 4 వ తేదీన విజయవాడలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. మరోవైపు అక్టోబర్ 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనపై సీఎం, డిప్యూటీ సీఎం చర్చించారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని నిర్ణయించారు. జి.ఎస్.టి. సంస్కరణలపై అవగాహన కల్పించేందుకు చేపడుతున్న రోడ్ షో నిర్వహణ, అందుకు సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు.

## మైదానంలోనూ 'ఆపరేషన్ సిందూర్'

ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన సూర్య... షహీన్ అఫ్రిది బౌలింగ్‌లో సల్మాన్ అఘాకు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఇక టీమ్ ఇండియా 20 పరుగుల వద్ద మూడో వికెట్ కోల్పోయింది. ఫహీమ్ అష్రఫ్ బౌలింగ్‌లో నాలుగో ఓవర్ చివరి బంతికి రవూఫ్‌కు క్యాచ్ ఇచ్చి గిల్ పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ నాలుగో ఓవర్లకు ముగిసేసరికి 25/3తో పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే స్టార్ బ్యాటర్, తెలుగు తేజం తిలక్ వర్మ అజేయ హాఫ్ సెంచరీతో టీమిండియాకు చిరస్మరణీయమైన విజయాన్నందించాడు. 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును తిలక్ వర్మ ఆదుకున్నాడు. సంజూ శాంసన్, శివమ్ దూబే సాయంతో టీమిండియాకు విజయ తిలకం దిద్దాడు. చివరికి ఓవర్‌లో టీమిండియాకు 10 పరుగులు అవసరమవ్వగా.. తిలక్ వర్మ సిక్స్ బాది, సింగిల్ తీయగా.. రింకూ సింగ్ బౌండరీ బాది విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ టోర్నీ మొత్తంలో ఒకే ఒక్క బంతి ఆడిన రింకూ సింగ్.. విన్నింగ్ షాట్‌తో మ్యాచ్ ఫినిషర్‌గా తన సత్తా చాటుకున్నాడు.

**మైదానంలోనూ 'ఆపరేషన్ సిందూర్' కనిపించిది: ప్రధాని మోదీ**

ఫైనల్లో పాక్‌ను భారత్ మట్టికరిపించడంపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. యుద్ధభూమిలోనూ, మైదానంలోనూ ఒక్కటే ఫలితమన్నారు. ''మైదానంలోనూ 'ఆపరేషన్ సిందూర్' కనిపించింది. ఎక్కడైనా ఫలితం ఒక్కటే. ఇండియా గెలిచింది. భారత క్రికెటర్లకు అభినందనలు'' అంటూ పోస్ట్ చేశారు మోదీ.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా టిమిండియాకు అభినందనలు తెలిపారు. ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ గెలిచినందుకు టీం ఇండియాకు నా హృదయ పూర్వక అభినందనలు. టోర్నమెంట్‌లో జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు.. ఆటలో దాని ఆధిపత్యాన్ని సూచిస్తుంది. భవిష్యత్తులో టీం ఇండియా కీర్తిని నిలబెట్టుకోవాలని నేను కోరుకుంటున్నాను.. అంటూ ద్రౌపది ముర్ము ట్వీట్ చేశారు.

ఇటు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా టీమ్ ఇండియాకు అభినందనలు తెలుపుతు పోస్టులు పెట్టారు. ఈ అద్భుత విజయం సాధించడం లో కీలక పాత్ర పోషించిన క్రికెటర్ తిలక్ వర్మ అంతర్జాతీయ స్థాయి క్రికెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవం తెచ్చారని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి.

మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు.. అద్భుతమైన టీం వర్క్, డెడికేషన్, ఆత్మవిశ్వాసంతో పాకిస్తాన్ మీద విజయం సాధించి దేశం గర్వించేలా చేశారని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఈ గెలుపుతో భారత్ ఆసియా కప్ చరిత్రలో తొమ్మిదో టైటిల్‌ను కైవసం చేసుకుంది. ముఖ్యంగా పాకిస్థాన్‌తో ఒకే టోర్నీలో మూడుసార్లు తలపడగా, మూడు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించాయి. తిలక్ వర్మ ధైర్యవంతమైన ఇన్నింగ్స్, కుల్దీప్ స్పిన్ మాయా ఈ ఫైనల్‌ను ప్రత్యేకంగా మార్చాయి.

## రూ. లక్షా 15 వేలు దాటేసిన బంగారం



24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,15,470 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,05,840 ఉంది. **చెన్నై:** 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,06,390 ఉంది. ఇక వెండి ధర విషయానికొస్తే ఇది భారీగా పెరుగుతోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. రూ .1లక్షా 49,000, హైదరాబాద్, కేరళ, చెన్నై రాష్ట్రాల్లో అయితే కిలో వెండి ధర రూ.1,58,900 వద్ద కొనసాగుతోంది. గతంలో పెద్దగా పెరిగేది కాదు. కానీ ఈ మధ్య కాలం నుంచి వెండి ధర పరుగులు పెడుతోంది.

**భారతదేశంలో బంగారం ధర ఎలా నిర్ణయిస్తారు?**

భారతదేశంలో బంగారం ధరలు అంతర్జాతీయ ధరలు, దిగుమతి సుంకాలు, పన్నులు, డాలర్‌రూపాయి మారకం రేటు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. అందుకే బంగారం ధరలు ప్రతిరోజూ హెచ్చుతగ్గులకు గురవుతాయి. భారతీయ సంస్కృతిలో, బంగారాన్ని ఒక ఆభరణాల వస్తువుగా మాత్రమే కాకుండా ముఖ్యమైన పెట్టుబడి, పొదుపు సాధనంగా కూడా పరిగణిస్తారు. వివాహాలు, పండుగల సమయంలో దీనికి అధిక డిమాండ్ ఉంటుంది.

# లేహ్ లో ఏం జరుగుతోంది

**లేహ్‌లో జరిగిన హింసాత్మక నిరసనల నేపథ్యంలో విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆయన స్వగ్రామం ఉలే టోక్పోలో అరెస్టు చేశారు. ఇంజినీర్, ఇన్నోవేటర్, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త అయిన సోనమ్ గత ఏడాది కాలంగా వివిధ సందర్భాల్లో ఆమరణ నిరాహార దీక్ష చేశారు. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ దిల్లీకి పాదయాత్ర కూడా చేశారు.**




కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ రాజధాని లేహ్‌లో యువత చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో నలుగురు చనిపోగా, 50 మందికి పైగా గాయపడ్డారు.లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని, ఆరో షెడ్యూల్ కింద రక్షణ కల్పించాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు.లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ఈ ఆందోళనకు నాయకత్వం వహిస్తున్నాయి.కార్గిల్‌లో ముస్లింలు, లేహ్‌లో బౌద్ధులు ఎక్కువగా ఉంటారు. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ గిరిజనుల హక్కులు, వారి గుర్తింపు, ప్రయోజనాలను రక్షిస్తుంది.తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ లేహ్ అపెక్స్ బాడీ సెప్టెంబర్ 10న నిరాహార దీక్ష ప్రారంభించింది. ఈదీక్షలో ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొన్నారు. బుధవారం జరిగిన హింస తర్వాత నిరాహార దీక్షను తాత్కాలికంగా నిలిపేశామని, ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని సోనమ్ వాంగ్‌చుక్ చెప్పారు.''ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. వారికి ఓర్పు నశించింది. ఇంతమంది ఇన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం అక్టోబర్ 6న మాట్లాడదాం అని చెప్పడం వారికి కోపం తెప్పించింది. కానీ, పోలీసులు కాస్త సంయమనం పాటించి ఉండాల్సింది. ప్రాణనష్టం లేకుండా పోలీసులు హెచ్చరించాల్సింది. మొదట్లో పోలీసుల తప్పు లేదు.

కానీ, ఆ తర్వాత వారు నిరాయుధులైన ప్రజలపై కాల్పులు జరిపారు'' అని సోనమ్ వాంగ్‌చుక్ వివరించారు. హింసకు సోనమ్ వాంగ్‌చుక్ కారణమని పేర్కొంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది."సోనమ్ వాంగ్‌చుక్ తన ప్రకటనల ద్వారా ప్రజల్ని రెచ్చగొట్టారు. హింస మొదలవగానే నిరాహార దీక్ష ముగించి అంబులెన్స్‌లో తన గ్రామానికి వెళ్లిపోయారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సోనమ్ వాంగ్‌చుక్ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. లద్దాఖ్ ప్రజల ఆశయాలకు తగినంత రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది'' అని ఆ ప్రకటనలో పేర్కొంది.హోం మంత్రిత్వ శాఖ చేసిన ఈ వ్యాఖ్య గురించి సోనమ్ వాంగ్‌చుక్‌ను అడిగినప్పుడు 'ఇదేమంత ఆందోళన చెందాల్సిన విషయం కాదు' అన్నారు.''ప్రభుత్వం నా గొంతును అణచివేయాలని చూస్తోంది. బుధవారం జరిగిన దానికి నన్నే బాధ్యుడిని చేస్తోంది. ప్రభుత్వం నన్ను జైల్లో వేయచ్చు. నా స్కూల్‌కు చెందిన భూమిని తిరిగి తీసుకున్నారు. చాలా ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. రాజద్రోహం ఆరోపణ కూడా మోపారు. నన్ను లద్దాఖ్‌కు దూరంగా ఉంచాలనుకుంటున్నారు. అందుకే పీఎస్ఏ విధించడానికి కూడా ప్రయత్నిస్తున్నారు'' అని ఆయన బదులిచ్చారు.ఈ హింస తర్వాత సోనమ్ వాంగ్‌చుక్, పాకిస్తాన్ పర్యటన గురించి సోషల్ మీడియాలో చాలా మంది ప్రశ్నిస్తున్నారు. పాకిస్తాన్ పర్యటన గురించి ఆయన మాట్లాడుతూ, ''ఐక్యరాజ్యసమితికి సంబంధించిన పర్యావరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేను ఈ ఏడాది జనవరిలో పాకిస్తాన్ పర్యటనకు వెళ్లాను. ఆ కార్యక్రమంలో పర్యావరణానికి సంబంధించి మోదీ సాబ్ చేస్తున్న మంచి కార్యక్రమాలను మెచ్చుకున్నాను కూడా. అది చాలా మంచి కార్యక్రమం. అందులో నేను మాత్రమే కాదు, భారత్ నుంచి మరో ఆరుగురు నిపుణులు కూడా పాల్గొన్నారు. ఇది నేను రహస్యంగా చేసిన పర్యటనేమీ కాదు'' అని వివరించారు. లద్దాఖ్ ప్రజల డిమాండ్లను చాలా సున్నితత్వంతో వినాలని భారత సైన్యంలో నార్తర్న్ కమాండ్‌కు కమాండింగ్‌ఇన్ చీఫ్‌గా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) దీపేంద్ర హుడా అన్నారు.లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన కొత్తలో అక్కడి ప్రజలు ఈ నిర్ణయంపై సానుకూలంగానే ఉన్నారని, క్రమంగా ఈ నిర్ణయం తమకు అనుకూలంకాదనుకోవడం మొదలుపెట్టారని హుడా అభిప్రాయపడ్డారు.

''తమ ఉద్యోగాలను బయటివాళ్లు లాక్కుంటున్నారని, తమ సంస్కృతి దెబ్బతింటోందని లద్దాఖ్ ప్రజలు భావించారు. నా అభిప్రాయం ప్రకారం లద్దాఖ్ ప్రజల డిమాండ్లు తప్పు కాదు. కానీ, వాటిని సాధించుకోవడానికి హింస సరైన మార్గం కాదు''''చైనా, పాకిస్తాన్ దేశాలతో సరిహద్దును పంచుకుంటున్న లద్దాఖ్, భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. చైనాతో సరిహద్దుల్లో భారత్ కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు ఎదుర్కొంటోంది. ఇక పాకిస్తాన్‌తో ఉద్రిక్తత ఎప్పుడూ ఉంటుంది. భారత్ భద్రతకు లద్దాఖ్ చాలా ముఖ్యమైన ప్రాంతం'' అని జనరల్ హుడా వివరించారు.''లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని ఎప్పుడూ చెప్పలేదు. 2019లో లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసినప్పుడు ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఇప్పుడు కోపంగా ఉన్నారు. మోసపోయినట్లుగా భావిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వకపోతే మేం ఎంత బాధ పడతామో, నష్టపోయినట్లుగా భావిస్తామో ఇప్పుడు మీరు అర్థం చేసుకోవచ్చు. మేం మా డిమాండ్‌ను ప్రజాస్వామ్యయుతంగా, శాంతిపూర్వకంగా, బాధ్యతాయుత పద్ధతిలో చేస్తున్నాం'' అని లద్దాఖ్‌లో జరుగుతున్న నిరసనలపై జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.లద్దాఖ్‌ను 2019లో కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చినప్పుడు చాలా సానుకూల వాతావరణం ఉంది.

హఠాత్తుగా ఈ పరిస్థితులు ఎందుకు మారాయి?లద్దాఖ్ ప్రజలు అప్పటి పరిస్థితులను తప్పుగా అర్థం చేసుకున్నారా? అని ప్రస్తుత లద్దాఖ్ ఉద్యమం వెనుక ఉన్న ప్రధాన వ్యక్తి సోనమ్ వాంగ్‌చుక్‌ను ప్రశ్నిస్తే.''మేమెప్పుడు చట్టసభలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాన్ని డిమాండ్ చేశాం. కశ్మీర్ తరహాలో లద్దాఖ్ కూడా శాసనసభతో కేంద్రపాలిత ప్రాంతంగా ఉంటుందని భావించాం. ఇక్కడ ఒక వ్యక్తే పాలిస్తారు. ఆయన చేతుల్లోనే సర్వాధికారాలు ఉంటాయి. ఇక్కడ ఎటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉండవు. అంతా ఏకపక్షం, అవినీతి ఉంటాయి..లద్దాఖ్ ఆందోళనలను ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతే, వాటి ప్రభావం కశ్మీర్‌పై కూడా పడుతుందని రాహుల్ పండిత అన్నారు.''దేశ అంతర్గత, బాహ్య భద్రతలకు లద్దాఖ్ చాలా కీలకం. ఇక్కడ జరిగే పరిణామాలను కశ్మీర్ యువకులు చాలా శ్రద్ధగా చూస్తుంటారని నేను అనుకుంటున్నా. కశ్మీర్ ప్రజలు రాజకీయంగా చాలా చురుకుగా ఉంటారు. 2019లో కశ్మీర్ ప్రత్యేక హోదా రద్దు అయిన తర్వాత కశ్మీర్‌లో నిరసనలు జరుగలేదు. వారిలో కోపం అలాగే ఉండొచ్చు. అందుకే లద్దాఖ్ నిరసన ప్రదర్శనల ప్రభావం కశ్మీర్‌పై కూడా పడొచ్చు'' అని రాహుల్ వివరించారు.జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వడాన్ని సోనమ్ వాంగ్‌చుక్ కూడా సమర్థిస్తున్నారు. ప్రభుత్వం వాగ్దానం చేసింది కాబట్టి దాన్ని నెరవేర్చాలని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం మొదట్లో లద్దాక్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ ఇవ్వాలని కోరుకుందని, కానీ ఆ తర్వాత పారిశ్రామిక లాబీ ఒత్తిడి రావడంతో ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకుందని సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. ఇప్పుడు ఇక్కడ కార్పొరేట్ సంస్థలకు భూమి లభిస్తోందని వాంగ్‌చుక్ ఆరోపించారులేహ్‌లో హృదయాన్ని కలిచివేసే ఘటనలు జరిగాయని, ఇవన్నీ స్వచ్ఛందంగా జరిగినవి కావని, వీటన్నింటి వెనుక ఒక కుట్ర ఉందని లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్ కవిందర్ గుప్తా అన్నారు.''ఇక్కడి వాతావరణాన్ని చెడగొట్టే వారిని మేం వదిలిపెట్టం'' అని హెచ్చరించారు.లద్దాఖ్‌లో 1989 ఆగస్టు 27న ఒక పెద్ద హింస జరిగిందని, అప్పుడు కేంద్ర పాలిత ప్రాంతం హోదాను డిమాండ్ చేస్తూ నిరసనలు జరిగిన సమయంలో పోలీసు కాల్పుల్లో ముగ్గురు మరణించారని ఆయన గుర్తు చేశారు.''లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ కోసం డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరాహారదీక్ష ప్రారంభించారు. లేహ్, కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్‌తో చర్చలు జరుపుతున్నాం. ఈ ప్రక్రియ కొనసాగుతోంది. వీటిల్లో కొన్ని చక్కటి ఫలితాలు కూడా వచ్చాయి'' అని తెలిపింది.

# ఆసియా కప్ విజేతగా భారత్




కుల్‌దీప్ యాదవ్ (4/30), అక్షర్ పటేల్ (2/26), వరుణ్ చక్రవర్తి (2/30)తో పాటు పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా (2/25) ధాటికి ఆ జట్టు 19.1 ఓవర్లలో 146కు చేతులెత్తేసింది. సాహిబ్‌జాదా ఫర్హాన్ (38 బంతుల్లో 57, 5 ఫోర్లు, 3 సిక్సర్లు), ఫకర్ జమాన్ (35 బంతుల్లో 46, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) మినహా ఏకంగా 8 మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.

స్వల్ప ఛేదనలో టీమ్‌ఇండియా తడబడింది. టోర్నీలో సూపర్ ఫామ్‌లో ఉన్న అభిషేక్ (5) బౌండరీతో ఇన్నింగ్స్‌ను ఆరంభించినా ఫహీమ్ రెండో ఓవర్లో స్లో బంతిని తప్పుగా అంచనా వేసి మిడాన్‌లో రౌఫ్ చేతికి చిక్కాడు. ఆ వెంటనే అఫ్రిది బౌలింగ్‌లో కెప్టెన్ సూర్య (1).. అనవసరపు షాట్ ఆడి పాక్ సారథి సల్మాన్ క్యాచ్‌తో వెనుదిరిగాడు. ఫహీమ్ తన తర్వాతి ఓవర్లో గిల్ (12)నూ ఔట్ చేయడంతో భారత్ ఒత్తిడికి గురైంది. కానీ మిడిలార్డర్‌లో తిలక్, సంజూ జట్టును ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఆడుతూ లక్ష్యాన్ని కరిగించారు. ఫహీమ్ 6వ ఓవర్లో తిలక్ 4,6 బాదాడు. 12 పరుగుల వద్ద తలాత్ క్యాచ్ మిస్ చేయడంతో బతికిపోయిన సంజూ.. క్రీజులోకుదురుకున్నట్టే కనిపించినా అబ్రర్ 13వ ఓవర్లో షాట్ ఆడబోయి ఫర్హాన్‌కు క్యాచ్ ఇవ్వడంతో 57 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అబ్రార్ 16వ ఓవర్లో ఆఖరి బంతికి సింగిల్ తీసిన తిలక్.. 41 బంతుల్లో ఫిఫ్టీ పూర్తిచేశాడు. దూబె అండతో తిలక్ భారత్‌ను గెలుపు దిశగా నడిపించాడు. పాక్ బౌలర్లు కాస్త కట్టుదిట్టంగా బంతులేసినా ఈ జోడీ తడబడకుండా ఆడింది. విజయానికి పది పరుగుల దూరంలో దూబె నిష్క్రమించినా రింకూ సింగ్ (4*)తో కలిసి తిలక్ గెలుపు లాంఛనాన్ని పూర్తిచేశాడు.

పాకిస్థాన్ ఇన్నింగ్స్‌ను మొదటి 9 ఓవర్లకు ముందు.. తర్వాతగా అభివర్ణించవచ్చు. ఆ జట్టులో ఓపెనర్లదే ఆట. హార్దిక్ గాయంతో మ్యాచ్‌కు దూరమవగా బుమ్రాకు జతగా శివమ్ దూబె పేస్ బాధ్యతలను మోశాడు.

కానీ పాక్ ఓపెనర్లు ఈ ఇద్దరినీ దీటుగా ఎదుర్కొన్నారు. గత మ్యాచ్‌లో మాదిరిగానే ఓపెనర్ ఫర్హాన్ ఆరంభం నుంచే బుమ్రా బౌలింగ్‌లో ఎదురుదాడికి దిగాడు. నాలుగో ఓవర్లో అతడు 4, 6 బాదాడు. కుల్‌దీప్ 9వ ఓవర్లో రెండో బంతికి ఫకర్ స్లాగ్ స్వీప్‌తో సిక్సర్ కొట్టగా నాలుగో బంతికి రెండు రన్స్ తీసిన ఫర్హాన్ భారత్‌పై వరుసగా రెండో అర్ధ శతకాన్ని నమోదుచేశాడు. ఈ ఇద్దరి జోరు చూస్తే పాక్ భారీ స్కోరు చేసేట్టే కనిపించింది.

84/0.. 9.3 ఓవర్లకు పాక్ స్కోరిది. కానీ అనిశ్చితికి మారుపేరైన పాక్ 12.4 ఓవర్లలో 113/1తో మెరుగ్గానే కనిపించినా 33 పరుగుల వ్యవధిలో ఆఖరి 9 వికెట్లను కోల్పోయింది. వరుణ్ తన రెండో స్పెల్‌లో ఫర్హాన్‌ను ఔట్ చేసి భారత్‌కు తొలి బ్రేక్‌ను అందించాడు. పాక్ ఇన్నింగ్స్‌లో ఇదే టర్నింగ్ పాయింట్. కుల్‌దీప్ 13వ ఓవర్లో సైమ్ అయూబ్ (14) బ్యాక్‌వర్డ్ పాయింట్ వద్ద బుమ్రాకు క్యాచ్ ఇచ్చాడు. అక్షర్ 14వ ఓవర్లో మహ్మద్ హారిస్.. రింకూ సింగ్ చేతికి చిక్కాడు. వరుణ్ 15వ ఓవర్లో మూడో బంతికి సిక్స్ కొట్టిన ఫకర్.. నాలుగో బంతికి కుల్‌దీప్ సూపర్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. ఫకర్ నిష్క్రమించాక పాక్ ఇన్నింగ్స్‌లో ఒక్క బ్యాటర్ కూడా డబుల్ డిజిట్ స్కోరు చేయలేదు. అక్షర్ 16వ ఓవర్లో తలాత్ (1) ఔటయ్యాడు. ఇక కుల్‌దీప్ 17వ ఓవర్లో సల్మాన్ అలీ అఘా (8), షహీన్ అఫ్రిది, ఫహీమ్ పనిపట్టాడు. బుమ్రా.. హారీస్ రౌఫ్ (6), నవాజ్‌ను ఔట్ చేసి పాక్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

సంక్షిప్త స్కోర్లు :
పాకిస్థాన్: 19.1 ఓవర్లలో 146 ఆలౌట్ (ఫర్హాన్ 57, ఫకర్ 46, కుల్‌దీప్ 4/30, బుమ్రా 2/25);
భారత్: 19.3 ఓవర్లలో 150/5 (తిలక్ 69*, దూబె 33, ఫహీమ్ 3/29, అఫ్రిది 1/20)

# అంబర్ పేట బతుకమ్మకుంట ప్రజలకు అంకితం

- నిరుపేదలకు ఈ ప్రభుత్వం అన్యాయం చేయదు
- వాతావరణంలో వస్తున్న విపరీత మార్పులు, భవిష్యత్తు విపత్తులను తట్టుకునేలా హైదరాబాద్ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన మూసీ నది పునరుజ్జీవం కోసం నగర వాసులందరూ సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



జయభేరి, హైదరాబాద్ :

దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత కబ్జాల నుంచి రక్షించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడిన అంబర్ పేట బతుకమ్మకుంటను బతుకమ్మ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. బతుకమ్మకుంట నీటిలో ముఖ్యమంత్రి బతుకమ్మను వదిలి గంగమ్మ తల్లికి హారతి ఇచ్చి పూజలు చేశారు. ఈ వేడుక సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు, స్థానికులు అందరూ సహకరిస్తేనే వంద రోజుల్లో బతుకమ్మ కుంట పునరుద్ధరణ కల నిజమైంది. మీరంతా సహకరిస్తేనే ఒక నాయకుడిగా నేను ముందుకు వెళ్లగలను. బతుకు తెరువు కోసం నగరానికి వలసవచ్చిన నిరుపేదలు మూసీ ఒడ్డున గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. నిరుపేదలకు ఈ ప్రభుత్వం అన్యాయం చేయదు. చేయబోం. అందరినీ ఆదుకుంటాం. ఎవరెవరు నివాసం కోల్పోతున్నారో వారందరికీ ప్రభుత్వం శాశ్వత నివాసం ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రజా ప్రభుత్వం పేదలకు అండగా నిల బడుతుంది. మంచి పని చేయాలని, మంచి సంకల్పం తో ముందుకు వెళుతున్నప్పుడు కొన్ని ఒడిదుడుకులు తప్పవు. కోవిడ్ తర్వాత పర్యావరణంలో ఊహించని రీతిలో మార్పులొచ్చాయి. హైదరాబాద్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు రోజుకు 2 సెం.మీ వర్షం కురిస్తే తట్టుకు నే విధంగా నిర్మాణమయ్యాయి. ఆ మేరకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకున్నాం. కానీ పర్యా వరణంలో వస్తున్న మార్పులు, విపరీతంగా పెరిగిన కాలుష్యం కారణంగా గంట రెండు గంటల్లోనే 40 సెం.మీ వర్షం వచ్చే ప్రమాదకరమై పరిస్థితులు ఉత్ప న్నమయ్యాయి. ఇలాంటి పరిస్థితులపై ముందుగానే ఆలోచన చేశాం. శాస్త్రవేత్తలతో మాట్లాడాం. వాతావ రణంలో వస్తున్న మార్పులు, రాబోయే ప్రమాదాలపై నిపుణులతో ఆలోచనలు చేసి హైడ్రాను ప్రారంభిం చాం. హైడ్రాను ప్రారంభించినప్పుడు చాలా మంది చాలా రకాలుగా మాట్లాడారు. కొంతమందికి అర్థం కాలేదు. మరికొందరు తమ కబ్జాలు ఇక సాగవని రకరకాల ఎత్తుగడలు వేశారు.

నదులు, నాలాలు, చెరువులను చెరబడితే తాట తీయాలని నిర్ణయం తీసుకున్నాం. మూసీ నదిని పు నరుద్దరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది. స్థానిక శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ ముందుకొ చ్చి సహకరించారు. అభివృద్ధి పనుల్లో రాజకీయాలు అవసరం లేదు. హైదరాబాద్ నగరానికి చెందిన మిగతా నియోజకవర్గ శాసనసభ్యులు కూడా అభి వృద్ధిలో కలిసి రావాలి.

అంబర్ పేట నియోజకవర్గ పరిధిలో మూసీ 5 కి.మీ మేరకు విస్తరించిన మూసీ పరివాహక ప్రాంతంలో నిరుపేదల ఇళ్ల విషయంలో మంత్రి, కలెక్టర్ ఎన్యు మరేషన్ చేస్తే వారికి అవసరమైన పునరావాసం కల్పిస్తాం. బతుకమ్మకుంటను కాపాడాలని ఎన్నో ఏళ్ల నుంచి పోరాడుతున్న సీనియర్ నాయకుడు వీ. హనుమంత రావు పేరును బతుకమ్మకుంటకు నామకరణం చేయడానికి అధికారులు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. సరైన ప్రతిపాదనలు రూపొందిస్తే నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ కా ర్యాలయాలన్నీ కలిపి ఒకచోట మినీ సెక్రటేరియట్ ను నిర్మిస్తాం. వచ్చే డిసెంబర్ 9 తేదీ లో అందుకు అన్ని అనుమతులు ఇవ్వడమే కాకుండా నిధులు కూడా మంజూరు చేస్తాం అని చెప్పారు.



## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్

జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 28:

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనరసిం హారెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ల పరమేష్ యాదవ్, గోవిందా చారి, నల్ల శ్రీకాంత్, పాండు, తాటికొండ నరసింహులు, పీడిశెట్టి భాస్కర్, రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జై శక్తి యూత్ ఫ్రెండ్స్ అద్వర్యంలో దేవి శరన్నవరాత్రి

జయభేరి, మేడిపల్లి :

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇందిరా నగర్ కాలనీ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ అమ్మవారిని దర్శించుకొని ప్ర త్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ ము న్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు జక్కా పద్మ రాములు, కొత్త చందర్ గౌడ్, పుల్ల కండ్ల జంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థను రూపుమాపుదాం

జయభేరి, గార్ల, సెప్టెంబర్ 28:




సమాజం అస్తవ్యస్తంగా ఉండి, సమాజంలో కుల వ్యవస్థ రాజ్యమేలుతుందని, కుల వ్యవస్థను రూ పుమాపడానికి ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యద ర్శి గౌని ఐలయ్య అన్నారు. సత్యశోదక్ సమాజ ఉత్సవాలు జరపాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం గార్ల పూ రవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో జ్యోతి బా పూలే, సావిత్రి బా పూలే విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సం దర్భంగా ఐలయ్య మాట్లాడుతూ, సమాజంలో రుగ్మతలు, చెడులు పెరిగిపోతున్నాయని వీటిని విద్యా ద్వారా మాత్రమే అరికట్టగలమని, ఇం దుకు ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలని కోరారు. ఏడు దశాబ్దాలు దాటినప్పటికీ కులము, మతము ఇటీవల కాలంలో సనాతన ధర్మం పడగ విప్పి నాట్యం చేస్తుందని అన్నారు. హిందు త్వవాదులు కులాల మధ్య తగాదాలు పెట్టి మత కొట్లాటలు సృష్టిస్తున్నారని అన్నారు. కుల దుర హంకారానికి, అమానుషకాండకు వ్యతిరేకం గా సత్యశోధక్ సమాజాన్ని స్ఫూర్తిగా తీసుకొని పూలే బాటలో పయనించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, జడ సత్యనారాయణ, జి. సక్రు, ఊకే పద్మ, జడ ఐలమ్మ, కవిత, సుజాత, గౌని పిచ్చమ్మ, రాధ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం జాషువా సాహిత్య పురస్కారం

- నక్క కుమారస్వామి, రిటైర్డ్ హై కోర్ట్ జడ్జి చేతుల మీదుగా పురస్కారం ప్రధానం

జయభేరి, పరకాల, సెప్టెంబర్ 28:



కవి కోకిల గుర్రం జాషువా జయంతి సందర్భం గా త్యాగరాయ గానసభ చిక్కడపల్లి హైదరాబా ద్ లో నిర్వహించిన కార్యక్రమంలో హన్మకొండ జిల్లా, హసన్ పర్తి మండలం, వంగపహడ్ గ్రా మానికి చెందిన నక్క కుమారస్వామి కి హైకోర్టు రిటైర్డ్ జడ్జి డాక్టర్ బూర్గుల మధుసూదనరావు చేతుల మీదుగా "గుర్రం జాషువా సాహిత్య పుర స్కారం" ప్రధానం చేయడం జరిగింది. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కవి రచయిత, నటుడు కె మురళి మోహన్ రాజు, నెల్లూరు కుసుమ, ధర్మన్న కళాపీఠం వ్యవస్థాప అధ్యక్షులు కవయిత్రి, వక్త కవి సమ్మేళన నిర్వాహ కులు డాక్టర్ రాధా కుసుమ మేడమ్ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమంలో హైకోర్టు రిటైర్డ్ జడ్జి డాక్టర్ బూర్గుల మధుసూదనరావు చేతుల మీదుగా గుర్రం జాషువా సాహిత్య పురస్కారం" ప్రదానం చేయడం జరిగింది. సాహిత్యంలో సామాజిక సేవా చైతన్యం చేస్తున్నందు ఈ పు రస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కొండూరి హరి నారాయణ రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎస్ రామచం ద్రరావు, కవులు కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరు నక్క కుమారస్వామికి శుభాకాంక్షలు తెలుపుతూ ఇంకా మరెన్నో సత్కారాలు అవార్డులు పురస్కారాలు అందు కోవాలని మంచి కవిగా రచయితగా ఎదగాలని కొనియాడారు.

## శరవేగంగా పోచమ్మ కుంట చెరువు కట్ట అభివృద్ధి పనులు

- రోడ్డు పనులను పర్యవేక్షించిన హెచ్ఎండిఏ అధికారులు
- పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ
- హెచ్ఎండిఏ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులకు తుంగతుర్తి రవి ప్రత్యేక ధన్యవాదాలు

జయభేరి, మేడిపల్లి :



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17 డి విజన్, 5వ డివిజన్ లకు మధ్య అనుసంధానంగా ఉన్న పోచమ్మ కుంట కట్టపై హెచ్ఎండిఏ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

ఈ సందర్భంగా హెచ్ఎండిఏ అధికారులు, మున్సిప ల్ అధికారులతో కలిసి రోడ్డు పనులను పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పర్యవే క్షించారు.

ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మేడిప ల్లి నుండి పర్వతాపూర్ వెళ్లే ప్రజలకు ముఖ్యంగా 17, 5వ డివిజన్ వాసులకు అత్యంత సౌకర్యవంతంగా ఉండేందుకు పోచమ్మ కుంట కట్టను అభివృద్ధి చేసి హె చ్ఎండిఎ నిధులతో నూతన సిసి రోడ్డు పనులు దాదాపు పూర్తయ్యాయని హర్షం వ్యక్తం చేస్తూ, రోడ్డు అభివృద్ధిలో ప్రత్యేకంగా సహకరించిన హెచ్ఎండిఏ అధికారులు అప్పారావు ఈ ఈ, వేణుగోపాల్ డి ఈ, రమేష్ ఏఈ, కాం ట్రాక్టర్ సూపర్వైజర్ బాలకృష్ణ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులైన ఏఈ, ఈడీ, కమిషనర్ అలాగే ఇరిగేషన్ అధికారులైన ఏఈ, ఈడీ, ఈ ఈ, తదితరులకు తుంగ తుర్తి రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హెచ్ఎండిఏ ఈ ఈ అప్పారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అభివృద్ధి పనులను పర్యవేక్షించిన హెచ్ఎం డిఏ ఈ ఈ అప్పారావు మాట్లాడుతూ పోచమ్మ కుంట చెరువు కట్ట అభివృద్ధిలో భాగంగా వేస్తున్న సిసి రోడ్డు పనులు దాదాపు పూర్తయ్యాయని, అదేవిధంగా పీర్జా గూడ కార్పొరేషన్ పరిధిలోని పెండింగ్లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.




## ఆలయాల అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

- మాజీ మంత్రి హరీష్ రావు

జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ లోని శిల్పారామంలో ఆలయాల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా మన గుడి మన బలం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీమం త్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సూరభి వాని దేవి హాజరైనారు . ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. చట్టాలు చేయలేని పనులు దేవుడిపై ఉన్న విశ్వాసం, నమ్మకం చేస్తాయని పేర్కొన్నారు. ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు అర్చకులకు సిబ్బందికి వేతనాలు అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. ఆలయా లకు ఎన్నో నిధులు కేటాయించి అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని చెప్పారు. భవిష్యత్ తరాలకు విశ్వాసం నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలాచారి, దేవి ప్రసాద్ పలువురు నేతలు పాల్గొన్నారు.

## పిల్లలకు నాణ్యమైన భోజన ఎలా అందిస్తారు?

- గురుకులాలకు నిత్యవసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడం సిగ్గుచేటు
- నెలల తరబడి బిల్లులు పెండింగ్ పెడితే, గురుకులకు ఆహార పదార్థాలు ఎలా సప్లై చేస్తారు? పిల్లలకు నాణ్యమైన భోజన ఎలా అందిస్తారు?




జయభేరి, ఉప్పల్ :

కల్తీ ఆహారంతో గురుకుల విద్యార్థులు ఆసుపత్రుల పాలై ప్రాణాలు వదులుతుంటే.. ప్రభుత్వానికి పట్టింపు లేకపోవడం శోచనీయం. గురుకుల విద్యార్థులు పస్తులు ఉం డకూడదన్న బాధ్యతతో కాంట్రాక్టర్లు అప్పులు తీసుకొచ్చి మరీ భోజనాలు పెడుతు న్నారు. ఆ అప్పులు క్రమంగా పెరిగి, వారితో పాటు వారి కుటుంబ సభ్యులు ఆర్థిక భారంతో సతమతమవుతున్నాయి. సుమారు 5000 మంది సరఫరాదారులకు బతుకమ్మ, దీపావళి పండగ సంబరం లేకుండా చేయడం దుర్మార్గం. అధికారుల ను కలిసి బిల్లులు చెల్లించాలని గోడు వెళ్లబోసుకుంటున్నా ఈ ప్రభుత్వానికి కదలిక లేదు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి 6 నెలలుగా ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లిం చాలని, గురుకుల పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని BRS Party పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

## యూని ప్లానెట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ప్రారంభం

- యువత విదేశాల్లో విద్యనభ్యసించినా మన దేశాభివృద్ధికై సేవలందించాలి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



జయభేరి, కొంపల్లి :

కొంపల్లి మున్సిపాలిటీ ఫెయిర్ మౌంట్ స్క్వేర్ నందు పటోళ్ల భరత్ రెడ్డి ఆధ్వర్యం లో నూతనంగా ఏర్పాటు చేసిన "యూని ప్లానెట్" ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎంపీ ఈటల రాజేందర్, ఆంధ్రప్రదేశ్ వైసీపీ నాయకులు బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రా రంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విదేశీ విద్యపై రోజురోజుకు పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని విద్యా ఉపాధి వైపుగా యువత దృష్టిసరిస్తున్నారని, మన దేశ యువత ఎక్కడ విద్యనభ్యసించినా మన దేశాభివృ ద్ధికై, యువతకు ఉపాధివైపుగా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూని ప్లానెట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



జయభేరి, కాప్రా :

చర్లపల్లి డివిజన్ పరిధిలోని మారుతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తన దృష్టికి వచ్చిన సమస్యల పరి ష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారుతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, కోశాధికారి తాళ్ళ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు సుధన్ రెడ్డి, కాలనీ వాసులు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయి

- విద్యా రంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ
- సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ విశ్వవిద్యాలయం గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**జయభేరి, ములుగు :**

యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయని, విద్యా రంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ సృష్టిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న సాయిబాబా టెంపుల్ రోడ్ వద్ద సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ విశ్వవిద్యాలయం కోసం 24 కోట్ల నిధులతో 8.4 కిలోమీటర్ల సమ్మేళనం గోడ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జి నాగేష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమ్మక్కసారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ములుగు జిల్లాకు ప్రత్యేక గౌరవ లభిస్తుందని, గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికితీయ డానికి ఇది బలమైన వేదిక అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ గిరిజన సంక్షేమం పట్ల కట్టు బడి ఉందని యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక వసతులను సమకూర్చుతామని పేర్కొన్నారు. యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయని, విద్యా రంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ సృష్టిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం ఆధునిక లైబ్రరీలు, ల్యాబరేటరీలు, హాస్టల్స్, తరగతి గదులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. యూనివర్సిటీ ఏర్పాటు వల్ల విద్యా రంగం, జిల్లా అభివృద్ధికి సహకారం ఏర్పడుతుందని విద్యార్థులు, యువత, స్థానికులు అందరూ ఈ యూనివర్సిటీ ద్వారా అద్భుత ఫలితాలను రాణిస్తారన్నారు. ప్రజా ప్రభుత్వం గిరిజన సంక్షేమం, విద్యా అవకాశాలను ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, యూనివర్సిటీ ఏర్పాటు ములుగు జిల్లాకు గౌరవాన్ని కలిగించడమే కాక, విద్యా రంగంలో కొత్త మైలురాయిని సృష్టిస్తుందన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పాటు కాబోతున్న సమ్మక్కసారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీలో 80 శాతం స్థానిక విద్యార్థులకు ప్రవేశ అవకాశాలు కల్పించడం జరుగుతుందని యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా ప్రాంతీయ ప్రతిభను వెలికి తీయడానికి ముఖ్యమైన వేదికగా మారుతుందని తెలిపారు. స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని గిరిజన యూనివర్సిటీ అన్ని అవకాశాలు అందుబాటులో వస్తాయని అన్నారు. అన్ని హంగులతో ఆధునిక లైబ్రరీలు, ల్యాబరేటరీలు, హాస్టల్స్, తరగతి గదులు ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమ్మక్కసారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ద్వారా, యువత సుస్థిరమైన భవిష్యత్తుకు పునాది వేసినట్లు అవుతుందని సమాజానికి, జిల్లా అభివృద్ధికి, మరియు గిరిజన సంక్షేమానికి అభివృద్ధిలో మార్గదర్శిగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి నాగేష్ మాట్లాడుతూ 24 కోట్ల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలోని గిరిజనుల విద్యాభివృద్ధి కోసం వారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసేలా, ఆర్థిక అభివృద్ధిలో కూడా యూనివర్సిటీ ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. త్వరలోనే క్యాంపస్ నిర్మాణం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో యూనివర్సిటీ నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి సెంట్రల్ గిరిజన యూనివర్సిటీని మంజూరు చేసినందుకు దేశ ప్రధాని, స్థానిక కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు. యూనివర్సిటీ వేగవంతంగా ఏర్పాటు చేసే విషయంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్ తో కలిసి ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ లో రాబోయే ఐదు సంవత్సరాలలో 3000 నుంచి 5000 మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించనున్నారని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా కూడా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి పెంచే విధంగా చూస్తున్నామని పేర్కొన్నారు. సెంట్రల్ గిరిజన యూనివర్సిటీలో ప్రస్తుతానికి 42 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, కేంద్ర ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని ఇతర రాష్ట్రాల గిరిజన విద్యార్థులు కూడా ఇక్కడ యూనివర్సిటీలో ప్రవేశాలు పొందడం జరిగిందని తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ కి కేర్ టేకర్ గా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కు అదనపు బాధ్యతలు అందించడం జరిగిందని తద్వారా యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో పనులు త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారామ్ నాయక్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీకి షాక్

- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మల్రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి

**జయభేరి, డిండి :**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు డిండి మండల కేంద్రము మీదుగా అచ్చంపేట జన గర్జన సభకు వెళ్తున్న సందర్భంగా డిండి మండల కేంద్రంలో కేటీఆర్ కి బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో మల్రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు



**జయభేరి, దేవరకొండ :**

శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో 7వ రోజు రోజున ఉదయం 8 గంటల నుండి గంటలకు శ్రీ మహాచండీ మాతకు ప్రత్యేక పంచామృత అభిషేక సహస్ర కుంకుమార్చన వడిబయ్యంలు, సహస్ర పుష్పాభిషేక పూజలు ఘనంగా నిర్వహించి అనంతరం చిన్నారులను నవ దుర్గలుగా పసుపు కుంకుమలతో అలంకరించి వేదమంత్రాలతో పూజలు ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులు ఆ మహా చండి మాత ఆశీర్వాదంతో ఈ తీర్థ ప్రసాదములు మహా ప్రసాదం స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు వనం సుజాత జగదీశ్వర్, కార్యదర్శి మస్న మణిదీప్, కోశాధికారి చేరుపల్లి జయలక్ష్మి ఎల్లయ్య, సభ్యులు చిలువేరు చంద్రమౌళి, రావిరాల చిన్న వీరయ్య, వనం బుచ్చయ్య, మాకం చంద్రమౌళి, పున్న శ్రీనివాసులు, చిలువేరు వీరేశం మరియు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతదేశ తొలితరం స్వాతంత్ర సమరయోధుని జన్మదిన వేడుకలు





**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ యందు మన భారతదేశం తొలితరం స్వతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ 118వ జయంతి వేడుక వారి చిత్రపటానికి పూలమాల అలంకరించి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి, కోశాధికారి అంకం చంద్రమౌళి, పంగనూరు లింగయ్య మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న వయస్సులోనే దేశం కొరకు ప్రాణత్యాగం చేసినారు. పార్లమెంట్ వీధులలో ఎర్రకాగితాలు చల్లి ప్రజలను చైతన్యం చేసినారు. 25 సంవత్సరాల వయస్సు అప్పుడే ఉరి తీయబడినారు అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్య నిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గ సభ్యులు జంపాల యాదగిరి, ముసిని వీరయ్య, గోకికార్ ప్రభాకర్, అలంపల్లి శ్రీనివాసులు, తాడూరు సత్యనారాయణ, అంజయ్య తదితరులు పాలుగోన్నారు.

## ప్రతి ఒక్కరు దుర్గామాత అనుగ్రహం పొందాలి

- BRS రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్




**జయభేరి, దేవరకొండ :**

శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం దేవరకొండ పట్టణంలోని ముత్యాలమ్మ బజార్, బొడ్రాయి బజార్, ఖిల్లా బజార్, జంగాల కాలనీలలో కొలువు దీరిన శ్రీ మహా చెండి దేవి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందిన BRS రాష్ట్ర నాయకులూ నేనావత్ కిషన్ నాయక్ ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా శాలువతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పార్టీ శ్రేణులు తదితళ్ళు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఈరోజు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు విద్యార్థులు కలిసి దేవరకొండ ఖిల్లాను సందర్శించారు. అనంతరం అధ్యక్షుడు NVT మాట్లాడుతూ పర్యాటక స్థలాలను కాపాడుకోవాలని వాటి గురించి విద్యార్థులకు తెలియజేయాలని, యువత తెలుసుకోవాలని అన్నారు. దేవరకొండ ఖిల్లాకు ఎంతో ప్రాధాన్యత చరిత్ర ఉన్నదని. ప్రపంచ పర్యాటక దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న జరుపుకుంటారు. 1980 నుండి యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ (UNWTO) ఈ రోజున వేడుకలు నిర్వహిస్తోంది. 1970లో UNWTO శాసనాలు ఆమోదించబడిన రోజున ఈ తేదీని ఎంపిక చేశారు, ఇది ప్రపంచ పర్యాటక రంగంలో ఒక మైలురాయిగా భావిస్తారు. ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం అంతర్జాతీయ సమాజంలో పర్యాటక పాత్రపై అవగాహన పెంచడం అని అన్నారు. అలాగే దేవరకొండ నియోజకవర్గంలో పర్యాటక స్థలాలు దేవరకొండ ఖిల్లా, డిండి, దేవర్ చర్ల గుడి, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు, వైజాగ్ కాలనీ, బుర్ర గృహాలు, ఇంక ఎన్నో పర్యాటక స్థలాలు గల కొండ దేవరకొండ, వీటిని అభివృద్ధిలో కి తీసుకురావా లని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాల్లా శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, PJ శాంసన్, కరాటే మాస్టర్స్ చైతన్య, గోపి, పృథ్వి, పవన్, చంద్రశేఖర్, లక్ష్మణ్, అతి రామ్, యాదయ్య, రాజు, శ్రీను, మురళి, మణి క్రీడాకారులు కళాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహా చండీ దేవి అమ్మవారి అలంకరణ

**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 28:**



తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో శ్రీ దుర్గాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి అమ్మవారు 7వ రోజు శ్రీ మహా చండీ దేవి అమ్మవారి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించారు. అమ్మవారికి లడ్డు, పులిహోరను నైవేద్యంగా సమర్పించారు. పూజా కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ రాళ్ల బండి లంకేశ్వర చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజా కార్యక్రమంలో అన్న ప్రసాద దాతలు మాజీ సర్పంచ్ సొక్కుల లతా మోహన్ రెడ్డి, పూజ లో జూపల్లి సంధ్యా గౌరీనాథ్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భవాని మాత మాల వేసుకున్న స్వాములు దిలీప్ కుమార్ భవాని, అలువాల సతీష్ భవాని, బాల నరసింహ భవాని, బన్నీ భవాని, సాయి భవాని, శశి కుమార్ భవాని, శ్రవణ్ కుమార్ భవాని, మహాలక్ష్మి మాత వైష్ణవి మాత, ధరణి మాత, భావన మాత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**జయభేరి, గజ్వేల్, సెప్టెంబర్ 28 :**




సిద్దిపేట జిల్లా గజ్వేల్ శివాలయం కాలనీలో గత వారం రోజులుగా కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ మమత దంపతుల సౌజన్యంతో కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలలో భాగంగా ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు అలాగే అందరికీ జ్యూట్ బ్యాగులు అందజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన లైన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ లయన్ అమర్నాథ్ రావు మాట్లాడుతూ అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపి, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ పాటుపడుతుందని, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని, గజ్వేల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తీ శ్రద్ధలతో దేవీ నవరాత్రి ఉత్సవాలు

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ పట్టణంలో దేవీ నవరాత్రి వేడుకలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మేడ్చల్ మున్సిపాలిటీలో జర్నలిస్ట్ నవీన్ మాత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో తెలంగాణ జనపథ గాయని సింగర్ వీణ భవాని శంకర్ బృందం ఆలపించిన భక్తి పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రముఖ గాయని వీణ మాట్లాడుతూ అమ్మవారి చల్లనిచూపు ప్రజలపై చూపాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులు పడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో వీణ కుటుంబ సభ్యులు, గాయకుడు రమేశ్, విజ్జు (విజయ్) పెద్ద ఎత్తున భవాని మాలదరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


## సైడ్ డ్రైనేజ్ నిర్మిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

- గాజుల నిరంజన్, బిజేపి నాయకులు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇష్టనుసారంగా డ్రైనేజీ నిర్మాణం
- పేదింటి అభాగ్యురాలి గూడు చెదిరే అవకాశం



**జయభేరి, పరకాల, సెప్టెంబర్ 28:**

పరకాల పట్టణం ఆకులవాడలో సైడ్ డ్రైనేజ్ నిర్మాణం లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్టు కనబడుతుంది. ఆకుల శ్రీధర్ ఇల్లు పక్కనుండి డ్రైనేని నిర్మిస్తున్న క్రమంలో శ్రీధర్ ఇంటి పునాది రాళ్ళను తొలగించడం వల్ల ఆ ఇల్లు పై కప్పు గోడలు నేర్రలు బారి ఇల్లు కూలే స్థితిలో ఉంది. పండుగ పూట ఆ ఇంటి బయట నివాసం ఉండే దుస్థితి కల్పించిన కాంట్రాక్టర్ పై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ డిమాండ్ చేస్తున్నారు.






# శ్రీ మహా చండీ దేవి అమ్మవారి అలంకరణ

## కాలనీ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు



మేడిపల్లి మండలం త్రిశూల్ యూత్ అసోసియేషన్ **MLR 4th Left lane** ఉప్పు తిరుపతి రెడ్డి, మన్నెం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి అమ్మవారు 7వ రోజు శ్రీ మహా చండీ దేవి అమ్మవారి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించారు. అమ్మవారికి లడ్డు, పులిహోరను నైవేద్యంగా సమర్పించారు. పూజా కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త రవి గౌడ్, మూడవ డివిజన్ మాజీ కార్పోరేటర్ కొత్త చందర్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు ఉప్పు తిరుపతి రెడ్డి, మన్నెం శ్రీకాంత్ రెడ్డి, భవాని మాత మాల వేసుకున్న స్వాములు వివిధ కాలనీలా అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



















# మహేష్ రాజమౌళి సినిమా రెండు పార్ట్‌లుగా వస్తుందా..

ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో 'బాహుబలి'తో ఓ కొత్త ట్రెండ్‌ను ప్రవేశపెట్టారు దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి. ఒకే కథను రెండు భాగాలుగా నిర్మించి, ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంలో ఆయన వేసిన బాట తర్వాతి దర్శకులకు ప్రేరణగా మారింది. అప్పటి వరకు సీక్వెల్స్ చేసినా, కథను ముందుగానే ప్లాన్ చేసి రెండు పార్టులుగా తీసుకురావడం 'బాహుబలి' నుంచే మొదలైంది. ఆ దారిలోనే తర్వాత 'కేజీఎఫ్', 'పొన్నియన్ సెల్వన్' వంటి భారీ ప్రాజెక్టులు వచ్చాయి. త్వరలో 'కల్కి 2898 ఏ.డి', 'సలార్' లాంటి చిత్రాలు కూడా అదే ట్రాక్‌లో రాబోతున్నాయి. ఇప్పుడు రాజమౌళి కూడా మళ్లీ అదే మార్గంలో అడుగులు వేయనున్నారు అనే టాక్ వినిపిస్తుంది..

సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా రాజమౌళి తెరకెక్కిస్తున్న పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం "SSMB29" పేరిట పిలవబడుతుంది. ఈ మూవీ గత కొద్ది రోజులుగా శర వేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ చిత్రం గ్లోబ్ ట్రాటింగ్ కాన్సెప్ట్‌తో రూపొందుతోంది. హీరో పుట్టినరోజు సందర్భంగా ప్రీ లుక్ విడుదల చేశారు. నవంబర్‌లో ఫస్ట్ లుక్ విడుదల చేయనున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. తాజాగా కెన్యాలో ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు వెలుగుచూశాయి. షూటింగ్ కోసం రాజమౌళి తన టీంతో కలిసి కెన్యా వెళ్లగా, అక్కడి ప్రభుత్వ ప్రతినిధులను కలిశారు. క్యాబినెట్ సెక్రటరీ స్వయంగా రాజమౌళితో దిగిన ఫోటోలను షేర్ చేస్తూ, ఈ చిత్రం 120 దేశాల్లో విడుదల కానుందని వెల్లడించారు.

మరోవైపు , ఈ సినిమా రెండు భాగాలుగా విడుదల కానుందని కెన్యా మీడియా వెల్లడించింది. అంటే మరోసారి రాజమౌళి 'బాహుబలి' మోడల్‌ను ఫాలో అవుతున్నట్లు అర్థం అవుతుంది. కాని విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం ఒక పార్ట్‌గానే వస్తుందని అంటున్నారు. దీనిపై రాజమౌళి ఎప్పుడు క్లారిటీ ఇస్తారో చూడాలి. SSMB29లో కొంత భాగం ఆఫ్రికా నేపథ్యంలో సాగుతుంది. ముఖ్యంగా కొన్ని కీలక సన్నివేశాలని కెన్యాలో చిత్రీకరించనున్నారు. ఈ భారీ ప్రాజెక్టులో మహేష్ బాబుతో పాటు గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్, తమిళ స్టార్ ఆర్. మాధవన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాత కేఎల్ నారాయణ, దుర్గా ఆర్ట్స్ పతాకంపై ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

# ఎట్టకేలకి అఖండ 2 రిలీజ్ డేట్ ఎప్పుడో చెప్పిన బాలయ్య..



నందమూరి బాలకృష్ణ హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న 'అఖండ 2: తాండవం' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సింహా, లెజెండ్, అఖండ వంటి బ్లాక్‌బస్టర్లతో వీరి కాంబో ఇప్పటికే హిట్ ఫార్ములాగా నిలిచిన సంగతి తెలిసిందే. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్న అఖండ 2 చిత్రానికి బాలయ్య చిన్న కుమార్తె ఎం.తేజస్విని నందమూరి సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో 600 మంది డ్యాన్సర్లతో మాస్ సాంగ్‌ని చిత్రీకరించారు. భాను కొరియోగ్రఫీలో, తమన్ స్వరపరిచిన ఈ పాట బాలయ్య ఎనర్జీ, మాస్ మూమెంట్స్‌తో థియేటర్లలో ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తుందని యూనిట్ విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

# రంగురంగుల బొమ్మలా..



మిర్చిలాంటి కుర్రాడు సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. దీంతో ఈ మూవీ తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీని తర్వాత ఈ చిన్నది వరుణ్ తేజ సరసన కంచె మూవీలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. దీంతో ఈ అమ్మడుకు వరసగా ఆఫర్స్ రావడంతో స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకుంటుందని అందరూ ఊహించారు. కానీ ఈ బ్యూటీ లైఫ్ ఒక్కసారిగా టర్న్ అయ్యిందనే చెప్పాలి. కంచె తర్వాత ప్రగ్యాజైస్వాల్‌కు ఓం నమో వెంకటేశాయ, గుంటూరోడు, నక్షత్రం, జయజానకీ నాయక, ఆచారి అమెరికా యాత్ర, సైరా వంటి చాలా సినిమాల్లో నటించింది. కానీ ఈ సినిమాలు ఏవీ ఈ అమ్మడుకు మంచి ఫేమ్ తీసుకరాలేకపోయాయి. కానీ తర్వాత నందమూరి బాలకృష్ణ సరసన అఖండ సినిమాలో నటించి మొదటిసారి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకున్న ఈ చిన్నది తర్వాత డాకు మహారాజ్ మూవీలో నటించి మరో బ్లాక్ బస్టర్ హిట్ అందకుంది. కానీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా బ్లాక్ కలర్ డ్రెస్‌లో అదరిపోయే స్టిల్‌స్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.

# ప్రభాస్ ను రిజెక్ట్ చేసిన హీరోయిన్..



సాహో సినిమాను రిజెక్ట్ చేసిన హీరోయిన్ ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ హీరోయిన్ కత్రినా కైఫ్. సాహో మూవీ కోసం ముందుగా కత్రినా కైఫ్ ను సంప్రదించారు మేకర్స్. కానీ ఆమె ఈ సినిమా చేసేందుకు నిరాకరించిందని టాక్. చివరకు ఈ సినిమా కోసం శ్రద్ధా కపూర్ ను తీసుకున్నారు. దాదాపు రూ. 350 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 435 కోట్లు వసూలు చేసింది. భారతదేశంలోనే ఈ చిత్రం రూ. 150 కోట్ల నికర కలెక్షన్లను క్రాస్ చేసింది. సాహో కోసం కత్రినా కైఫ్ మొదటి ఎంపిక కానీ బాహుబలి 2 విడుదలకు ముందు ఆ పాత్రను తిరస్కరించింది. అయితే ఆమె కోసం మేకర్స్ దాదాపు 6 నెలలు వెయిట్ చేసినట్లు సమాచారం. ఆ తర్వాత ఈ సినిమా కోసం శ్రద్ధా కపూర్ ను తీసుకున్నారు. ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలోని సాంగ్స్ సూపర్ హిట్ అయ్యాయి.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ పూర్తి..




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవన్ కళ్యాణ్‌హరీష్ శంకర్ కలయికలో వస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. తాజాగా చిత్ర బృందం భారీ షెడ్యూల్‌ను విజయవంతంగా ముగించింది. దీంతో పవన్ కళ్యాణ్ తన భాగం చిత్రీకరణను పూర్తి చేశారు. ప్రజా సేవలో పవన్ కళ్యాణ్ తీరిక లేకుండా ఉన్నప్పటికీ, సినిమా పట్ల విశేషమైన అంకితభావం, మక్కువను ప్రదర్శించారు. చిత్రీకరణ సమయంలో పవన్ కళ్యాణ్ చూపించిన నిబద్ధత, తెరపై, తెర వెలుపల కూడా ఆయన అసాధారణ వ్యక్తిగా మన్ననలు ఎందుకు అందుకుంటున్నారో మరోసారి నిరూపించింది. పవన్ కళ్యాణ్ ఎంతో నిబద్ధతతో ఈ సినిమా షూటింగ్‌లో తన భాగాన్ని పూర్తి చేశారు. ఈ కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేయడానికి నటీనటులు, సిబ్బందితో కలిసి దర్శకుడు హరీష్ శంకర్ అహర్నిశలు శ్రమించారు. టాకీ పార్ట్‌లో ఎక్కువ భాగం పూర్తి కావడం, షూటింగ్ సజావుగా సాగడం పట్ల నిర్మాతలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాపై నెలకొన్న ఆకాశాన్ని తాకే అంచనాలను అందుకునేందుకు చిత్ర బృందం అన్ని విధాలుగా కృషి చేస్తోంది.

ఈ సినిమా కోసం అత్యున్నత స్థాయి సాంకేతిక బృందం పనిచేస్తోంది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్‌లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. అయనంక బోస్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తుండగా, నీతా లుల్లా కాస్ట్యూమ్స్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. కళా దర్శకుడిగా ఆనంద్ సాయి వ్యవహరిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు.. మాస్ ప్రేక్షకులు, యాక్షన్ ప్రియులు మెచ్చేలా ఈ చిత్రాన్ని మలుస్తున్నారు. చిత్రీకరణ తుదిదశకు చేరుకున్న తరుణంలో చిత్ర బృందం త్వరలోనే నిర్మాణాంతర కార్యక్రమాలను మొదలు పెట్టనుంది. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. తారాగణం: పవన్ కళ్యాణ్, శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. పార్థిబన్, కె.ఎస్. రవికుమార్, ఎల్ బి శ్రీరామ్, రాంకీ, ప్రభాస్ శ్రీను, సత్యం రాజేష్, జయ ప్రకాష్, వర్గీస్, మీర్ సర్వర్, ప్రవీణ్, టెంపర్ వంశీ, నవాబ్ షా, శ్రీరామ్, మాగంటి శ్రీనాథ్, కిల్లి క్రాంతి తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**